ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
బుధవారం 5, ఏప్రిల్ 2023 8 పేజీలు

## 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



... వీడియోకాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ మంత్రి

2 లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 32
సహర్
ఉ॥ 04 : 42



# అంధత్వ నివారణకే కంటివెలుగు

వివరాలు 2 లో..



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

- అవగాహన కల్పిస్తే మరింత మందికి కంటి వెలుగు
- రెండు నెలలుగా జిల్లాలో కొనసాగుతున్న కంటివెలుగు
- పంపిణీ చేసిన అద్దాలు 2,91,870 కంటి వెలుగు వినియోగంలో మహిళలలే అధికం
- అవగాహన కల్పిస్తే మరింత మందికి ఉపయోగం

8వ పేజీలో...

# రైతు సంక్షేమం, అబివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

2 లో..



- బీఆర్ఎస్ జాతీయ పార్టీగా ప్రజాదరణ పొందుతుంది
- నాయకులు, కార్యకర్తలు ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో ఉండాలి
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయానికి ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

# జైనూర్‌లో టెన్త్ ఆన్సర్ షీట్స్ మిస్సింగ్

వివరాలు 7 లో..



-ఆందోళనలో అధికారులు, విద్యార్థులు -విచారణ చేపట్టిన జిల్లా అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషా, జిల్లా విద్యాశాఖ అధికారిని ప్రణీత

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

పదవతరగతి ఆన్సర్ షీట్స్ మిస్సింగ్ సంఘటన జిల్లాలో సంచలనం రేకెత్తించింది. ఈ మధ్య కాలంలో పేపర్ లీకేజిల వ్యవహారం రాష్ట్రాన్ని కుదిపేస్తున్న నేపథ్యంలో టెన్త్ పరీక్షలు పత్రాల బెండల్ మిస్ కావడం ప్రాధాన్యత సంతరించకుంది.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రశ్నాపత్రాల లీకేజీల సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యాశాఖ కార్యదర్శి, దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో పదవతరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



2 లో..

# ఊరూర శ్రీరామ నామం

## హనుమాన్ దీక్షపై ఆసక్తి చూపుతున్న యువత

ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ప్రతి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం ఉందంటే అతిశయేక్తి కాదు అందుకే ఆయనను చిరంజీవి అని పిలుస్తారు. ప్రతి వేసవి కాలంలో వచ్చే హనుమాన్ జయంతికి దీక్ష పరుల సంఖ్య ప్రతియేట పెరుగుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ గ్రామాన 30 నుండి 100 మంది వరకు దీక్షలు తీసుకున్న వారు ఉన్నారు.

ఈ మాసంలో ఎక్కడ చూసినా జైశ్రీరామ్..జైజైశ్రీరామ్... అంటూ హనుమాన్ భక్తులు కనిపిస్తారు దీక్షా స్వాములు గ్రామాల్లో నగర సంకీర్తన చేస్తూ రామనామాన్ని జపిస్తూ ఆ యొక్క గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేస్తారు.

...హనుమాన్ దీక్షలు...

నియమాలు: హనుమాన్ దీక్షలు చేపట్టిన వారికి కష్టాలు దూరం కావడంతోపాటు మానసిక ప్రశాంతత ఉంటుందని భక్తుల అపార నమ్మకం..

# రైతు సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

*సారంగాపూర్, ప్రభాతవార్త :*

**మొదటిపేజీ తరువాయి :** సీఎం కేసీఆర్ హయాంలో రైతుల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని, అన్నివర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రోజు సారంగాపూర్ మండల కేంద్రంలోని స్వర్ణ గ్రామంలో గల ఓ ఫంక్షన్‌హాల్‌లో భారత రాష్ట్ర సమితి(బీఆర్‌ఎస్) పార్టీ ఆధ్వర్యంలో మండలస్థాయిలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ,దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడి హాజరై కార్య కర్తలు, నాయకులనుద్దేశించి మాట్లాడారు. ముందుగా సమ్మేళనంలో బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. 75 ఏండ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక, రాకముందు అని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. అనేక ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న రాష్ట్రంలో



ఊహించని విధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త కొత్త పథకాలను శ్రీకారం చుట్టి ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ఆసరా పెన్షన్లు భారీగా పెంచారన్నారు. రైతుబీమా, రైతుబంధు, చేనేత కార్మికులకు పింఛన్లు, రజక, నాయిబ్రాహ్మణ దుకాణాలకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు సన్నబియ్యం, కేసీఆర్ కిట్, ఇలా ఎన్నో పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పల్లెల్లో, పట్టణాల్లో చాలా మార్పు వచ్చిందని తెలిపారు. కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణ దేశానికే రోల్‌మాడల్‌గా మారిందని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో 60 లక్షల సభ్యత్వాలతో బీఆర్‌ఎస్ జాతీయ పార్టీగా ప్రజాదరణ పొందుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రతీనిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ గడప గడపకు తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల ఇంచార్జి, పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా పరిశీలకులు గంగాధర్‌గౌడ్, ఎమ్మెల్సీ దండె విఠల్, జడ్పి చైర్మెన్ విజయలక్ష్మి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు, ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, అడెల్లి పోచమ్మ ఆలయ చైర్మెన్ ఐటి చందు, మాజీ మార్కెట్ చైర్మెన్ రాజ్ మహమ్మద్, సొసైటి చైర్మెన్లు నారాయణ రెడ్డి, మాణిక్‌రెడ్డి, ఆత్మ చైర్మెన్ గంగారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాధవరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మధుకర్‌రెడ్డి, మాజీ ఆలయ చైర్మెన్ శ్రీనివాస్‌రవడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంధత్వ నివారణకే కంటివెలుగు

**స్క్రీనింగ్ చేసింది-29,1870**
**పురుషులు-1,37,309**
**మహిళలు-1,54,309**
**ఇతరులు-101**
**ఎస్సీలు-75,974**
**ఎస్టీలు-28,211**
**బిసిలు-1,70,373**
**కాపులు-15,297**
**మైనారిటీలు-1396**

**మొదటిపేజీ తరువాయి :**అంధత్వ నివారణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం మంచిర్యాల జిల్లాలో గత రెండు మాసాలుగా విజయవంతంగా కొనసాగుతుంది. ముదిమి వయసు దగ్గరపడుతున్న వారితో పాటు అన్ని వయసుల వారి దృష్టి సమస్యను తీర్చి చక్కని చూపును అందించే కంటివెలుగు ప్రక్రియకు జిల్లాలో మంచి స్పందన లభిస్తుంది. జిల్లా వ్యాప్తంగా 80.7లక్షల జనాభా ఉండగా ఇందులో 382 గ్రామ పంచాయతీలతో పాటు లక్షెట్టిపేట, మంచిర్యాల, నస్పూర్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి, చెన్నూర్, మందమర్రి మున్సి పాలిటీలలో ప్రజలకు పరీక్షల్ని నిర్వహించాలనే ఉద్దేశంతో జనవరిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకు 2,91,870 మందికి పరీక్షలు నిర్వహించగా ఇందులో 79,791 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించిన అధికారులు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఇందులో పురుషులు 1,37,309 మంది కాగా, స్త్రీలు 1,54,341, ఇతరులు 101 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కంటివెలుగులో మహిళలే అత్యధికం శిబిరాల వద్దకు వస్తున్నారు. అవసరమైన వారికి మాత్రమే కంటి అద్దాలను అందిస్తున్నారు. ఐతే ఇతర కళ్లజోడులకు సంబంధించిన పంపిణి విషయంలో ఒకింత ఇబ్బంది ఎదురవుతుంది. అదేవిధంగా పంపిణీ చేసిన కంటి అద్దాల వివరాలోకి వెళితే రీడింగ్ గ్లాస్‌లు 54647 కాగా ఇతర అద్దాలు 25144 నేటి వరకు మొత్తం 79,791 కళ్లజివ్వు పంపిణి చేసినట్లు అధికారులు తెలిపారు.

**..అవగాహన కల్పించడంలో వెనుకబడ్డ అధికారులు**

నిజానికి జిల్లాలో నిరుపేద కుటుంబాలకు చెందిన చాలా మంది పేదలు వివిధకంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఐతే ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగుపై ప్రజలకు అనేక అనుమానాలు ఇంకా తొలగిపోలేదు. కంటి ఆపరేషన్‌లకు సంబంధించి, ఇతర కంటి సమస్యలలకు సంబంధించిన వైద్యం జాప్యం కావడం రోగులకు అవగాహన కల్పించడంలో కానీ వేగంగా వైద్యం అందించడంలో అధికారులు విఫలం అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామాల్లో ఒక దిక్కు కంటి పరీక్షలు జరుగుతుండగా జిల్లా కేంద్రంలోని ప్రైవేటు కంటి ఆసుపత్రుల వద్ద పెద్ద సంఖ్యలో రోగులు క్యూ కడుతున్నారు. కంటి వెలుగును ఎందుకు సద్వినియోగం చేసుకోవడం లేదని రోగులను ప్రశ్నించినప్పుడు వారు 'కంటి వెలుగు"లో వైద్యం పై నమ్మకం లేదని సమాధానం వస్తుంది. కొట్లు ఖర్చు చేసినా పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం అవుతున్నారనే విమర్శలకు బలం చేకూరుతుంది. ఇప్పటికైనా అధికారులు కంటి వెలుగుపై దండోరా ద్వారా,పత్రికా ప్రకటనలో ద్వారా ప్రచారం నిర్వహించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

*ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :*

**మొదటిపేజీ తరువాయి :** 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎస్‌పిలు, విద్యాశాఖ అధికారులతో 10వ తరగతి పరీక్షలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు తావివ్వకూడదని తెలిపారు. గత 2 రోజులలో 10వ తరగతి పరీక్షలపై జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని మిగితా 4 పేపర్ల పరీక్షలపై ప్రత్యేక దృష్టిసారించి పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుశాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాటు ఏసి 144 సెక్షన్ ఖచ్చితంగా నిర్వహించాలని, పరీక్షలు సజావుగా జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తనిఖీ అధికారులు తమ మొబైల్ ఫోన్లను పరీక్షా కేంద్రంలోకిని తీసుకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి బయట వ్యక్తులు వెళ్లకుండా పూర్తిస్థాయి రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్‌లను మూసి ఉంచాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బొర్కడె హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు 39 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా త్రాగునీరు, వైద్యం, విద్యుత్ ఇతరాత్ర సౌకర్యాలు కల్పించడంతో పాటు పరీక్షలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పోలీసు, రెవెన్యూ, తపాలాశాఖ అధికారులకు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఎస్పి సురేష్‌కుమార్, అదనపు ఎస్పి అచ్చేశ్వర్‌రావు, ఆర్‌డిఓ రాజేశ్వర్, డిఎస్‌పిలు శ్రీనివాస్ కరుణాకర్, పరీక్షల కోఆర్డినేటర్ ఉదయ్‌బాబు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వృథా చేయకుండా మంచి నీటిని వినియోగించుకోవాలి

### -మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*

వృథా చేయకుండా మంచి నీటిని ఆయా వార్డుల ప్రజలు వినియోగించుకోవాలని, నల్ల పైపులకు నల్లలు బిగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ సూచించారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో కమీషనర్ పర్యటించి పారిశుద్ధ్య పనులను, వాటర్ సప్లయి విభాగాను పరిశీలించారు. ఈమేరకు కమీషనర్ మాట్లాడుతూ రోడ్లపై మంచినీటి లీకేజీలు ఉన్నచో తొందరగా మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. మంచినీటిని నల్లాలు బిగించకోకుండా రోడ్లపై వదిలితే మాత్రం నల్లాలు తొలగించబడునని తెలిపారు. మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ఇంటి యాజమానులు చెత్తను రోడ్లపై, డ్రైనేజీలలో వేయకూడదని సూచించారు. చెత్తను ఆయా వార్డులకు వచ్చే మున్సిపల్ వాహనాలకు తడి, పొడిగా వేర్వేరుగా చేసి అందించి మెట్‌పల్లి స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలన్నారు.

# ఊరూర శ్రీరామ నామం-హనుమాన్ దీక్షపై ఆసక్తి చూపుతున్న యువత

*ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త*

**మొదటిపేజీ తరువాయి :**తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ప్రతి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం ఉందంటే అతిశయోక్తి కాదు అందుకే ఆయనను చిరంజీవి అని పిలుస్తారు. ప్రతి వేసవి కాలంలో వచ్చే హనుమాన్ జయంతికి దీక్ష పరుల సంఖ్య ప్రతియేట పెరుగుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ గ్రామాన 30 నుండి 100 మంది వరకు దీక్షలు తీసుకున్న వారు ఉన్నారు. ఈ మాసంలో ఎక్కడ చూసినా జైశ్రీరామ్..జైజైశ్రీరామ్... అంటూ హనుమాన్ భక్తులు కనిపిస్తారు దీక్షా స్వాములు గ్రామాల్లో నగర సంకీర్తన చేస్తూ రామనామాన్ని జపిస్తూ ఆ యొక్క గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేస్తారు.

**...హనుమాన్ దీక్షలు...**

నియమాలు: హనుమాన్ దీక్షలు చేపట్టిన వారికి కష్టాలు దూరం కావడంతోపాటు మానసిక ప్రశాంతత ఉంటుందని భక్తుల అపార నమ్మకం అలాగే చెడు అలవాట్ల నుండి దూరం అవుతామని ఈ దీక్షపరుల నమ్మకం ప్రత్యేక పూజలు ఉపవాసాలు కఠిన నియమాలతో 41,21,11 రోజులు మాలలు వేస్తారు ఎవరికి అనుకూలంగా ఉన్న రోజులు వారు మాలవేసి హనుమాన్‌కు ఆత్మ నివేదన చేసుకుంటూ నిత్యం శరణు ఘోషతో దీక్షలు చేపడుతున్నారు. కాషాయం, తెల్లటి దుస్తులు ధరించి ఎలాంటి కోపోద్రేకాలకు గురికాకుండా ఉంటారు.



**..నేడు హనుమాన్ చిన్న జయంతి..**

నేడు చిన్న హనుమాన్ జయంతి ఉండడంతో ఇప్పటికే వందలాది సంఖ్యలో హనుమాన్ భక్తులు దీక్షలు చేపట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి అనేక మంది దీక్ష స్వాములు పాదయాత్రగా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో దీక్షలు విరమింప చేస్తారు.

**అంజన్న స్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది**
**--గడ్డం శ్రీనివాస్, ఎంపీపీ, దండేపల్లి**

ఆంజనేయస్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది దీక్ష తీసుకున్న వారికి కష్టాలు దూరం కావడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుంది. నేను గత 20సంవత్సరాల నుంచి మనుమాన్ మాలాధరణ చేస్తున్న దీంతో శరీరం నిలకడగా ఉంటుంది. నిత్యం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జపించడం భక్తి భావం పెంపొందుతుంది. తద్వారా నేను మానసికంగా ఎంతో ఆరోగ్యంగా ఉంటున్నాను.

**హనుమాన్ దీక్షతో ప్రశాంతంగా ఉంటుంది.**
**-అక్కల చంద్రశేఖర్, చింతపల్లి**

నేను గతం 20సంవత్సరాలుగా 41 రోజులు హనుమాన్ దీక్ష స్వీకరిస్తున్నాను నేను వ్యవసాయ కుటుంబంలో పుట్టినప్పటికి హైదరాబాద్‌లో ఇన్సురెన్స్ రంగంలో ఉద్యోగం చేస్తున్న సిటీలో నివాసం కూడా తీరిక ఉండదు కానీ 41 రోజులపాటు నేను చేసే వృత్తిని పక్కనపెట్టి ఆంజనేయస్వామిని పూజిస్తూ మనుమాన్ చాలీసా పారాయణం దండకం చదవడం ద్వారా నేను ఎంతో మానసిక ప్రశాంతత పొందుతున్నాను అలాగే నాకు ఆర్థికంగా కూడా ఇబ్బంది లేదు గత సంవత్సరం ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణానికి, ఈ సంవత్సరం మాగ్రామంలో కొత్తగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం చేయడానికి నావంతు ఆర్థిక సాయం చేశాను. ఇటువంటి కార్యక్రమాలు చేయడం ద్వారా నేను ఎంతో సంతోషంగా ఉన్నాను.

**హనుమాన్ మాల వేస్తే కష్టాలు దూరమవుతాయి**
**--కట్ల మల్లేష్, చింతపల్లి**

ఆంజనేయస్వామి మాలాధరణ ఎందో అద్భుతంగా ఉంది నేను ప్రతి సంవత్సరం 41 రోజుల మాల స్వీకరిస్తాను ప్రతిరోజు హనుమాన్ చాలీసా పారాయణం చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు జీవితంలో ఏకాగ్రత పెరుగుతుంది. నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో ఈ దీక్ష క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు పరిచింది. మండుతున్న ఎండల్లో సీతారామంజనేయ నామస్మరణతో మాకు ఉన్న కష్టాలన్నీ మర్చిపోయి ఎంతో ఆనందంగా ఉంటున్నాం.

# భైంసాలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకోసం హోరెత్తిన ఆందోళనలు

- లక్కీడ్రా స్థలివద్దకు వెళ్లేందుకు పలువురి యత్నాలు
- అడ్డుకున్న పోలీసులు, ఆందోళనకు దిగిన పేదలు
- మద్దతుగా బీజేపీ ధర్నా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





భైంసా పట్టణంలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం పేద ప్రజల ఆందోళనలు హోరెత్తాయి. మంగళవారం స్థానిక న్యూ ఎస్ఆర్ఆర్ గార్డెన్‌లో అడిషినల్ కలెక్టర్ రాంబాబు సమక్షంలో రవెన్యూ, మున్సిపల్ అధికారులు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ఎంపికకు లక్కీడ్రా నిర్వహించారు. లక్కీ డ్రాలో ఇండ్లురాని పేదలంతా ఆందోళనకు దిగారు. పోలీసులు అడ్డుకోవడంతో వారంతా ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయం ముందు బస్టాండ్ ప్రధాన రహదారిపై రాస్తారోకోకు దిగారు. సుమారు మూడు గంటల పాటు ఆందోళనలు చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి ఆధ్వర్యంలో శ్రేణులు పేద ప్రజలకు మద్దతుగా ధర్నా నిర్వహించారు. అర్హులైన ఉండి ఇండ్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అర్హులందరికి ఇండ్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. రాస్తారోకోతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేయగా ఆందోళనకారులు వాగ్వాదానికి దిగారు. తాము పడుతున్న బాధలు మీకేం తెలుసునని నిరసన వ్యక్తం చేశారు. తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆందోళనకారులతో మాట్లాడి మూడు నెలల్లో మిగతా వారందరికీ ఇండ్లు ఇస్తామన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి అధికారులకు వినతిపత్రం అందజేశారు.

**భారీ పోలీసుబందోబస్తు మధ్య లక్కీడ్రా...**

న్యూ ఎస్ఆర్ఆర్ గార్డెన్‌లో అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య లక్కీడ్రా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రక్రియ సాగింది. 440 ఇండ్లకు 1030 మందిని ఫైనల్ లిస్టులో ఎంపికచేయగా, రిజర్వేషన్ల ప్రతిపాదికన 177 మందికి, జనరల్ కేటగిరి కింద 263 మందికి ఇండ్లు కేటాయించారు. మొదటి విడతలో రాని వారికి రానున్న మూడు నెలల తర్వాత మరో 380 మందికి ఇండ్లను పంపిణీ చేస్తున్నారు.

**ఇందిరమ్మ లబ్ధిదారుల ఆందోళన...**

కాంగ్రెస్ సర్కారు హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ స్థలాలు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు ఇచ్చామని, పంపిణీ టైంలో తమకే ప్రాధాన్యత ఇస్తామని హామీనిచ్చారని, ఇప్పుడు మాట మార్చి డబుల్ ఇండ్లు ఎందుకు ఇవ్వడం లేదని ఇందిరమ్మ లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. లక్కీ డ్రా స్థలానికి చేరుకునిన ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు, పట్టాలు చూపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఫైనల్ లిస్టులో తమ పేర్లు ఎందుకు లేవని ప్రశ్నించారు. స్థలాలు మావని, ఇండ్లు వేరే వారికి ఎలా ఇస్తారన్నారు. భైంసా-నిర్మల్ జాతీయ రహదారిపై రాస్తారోకోకు యత్నించగా పోలీసులు అడ్డుకుని వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అధికార, పాలకవర్గాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని పలు సమస్యల పరిష్కారానికై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా ప్రగతి భవన్‌లో కలిశారు. గుండేగావ్ పునరావాస అవార్డు పాస్ ప్రక్రియ చివరి దశలో ఉందని, దీనికి సంబంధించిన నిధులను విడుదల చేయాలని కోరారు. కాళేశ్వరం 28వ ప్యాకేజీ పనులను ప్రారంభించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు. గడ్డెన్నవాగు ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే సీసీ కెనాల్ పనులు 75 శాతం పూర్తయ్యాయని, మిగతా 25 శాతం పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. మండలాల్లో అవసరమున్న చోట నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటుచేయాలని విన్నవించారు. అలాగే నియోజకవర్గంలోని మిగతా సమస్యలను విన్నవించారు. ఎమ్మెల్యే విన్నపంపై ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి కమిటీలు బలంగా ఉంటేనే సాధ్యమవుతుందని పార్లమెంటరీ ప్రబారి అల్జాపూర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజు ఆయన భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అసెంబ్లీస్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలం చేయాలంటే పోలింగ్‌బూత్ కమిటీలే ముఖ్యమని, కావున కార్యకర్తలందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. పోలింగ్ బూత్ కమిటీలనఉ పూర్తిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కమిటీలు బలంగా ఉంటేనే రేపు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి మార్గం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు పడకంటి రమాదేవి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, పార్లమెంట్ విస్తారక్ రవి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్, అసెంబ్లీ విస్తారక్ అఖిల్‌రెడ్డి, అలివేలు, శ్రావణ్‌రెడ్డి, రాజేందర్, వివిధ మండలాల ఇంచార్జిలు, ప్రసిడెంట్‌లు పాల్గొన్నారు.

## పది పరీక్షల పేపర్‌లీక్‌పై విద్యాశాఖ మంత్రి తక్షణమే స్పందించాలి : పిడిఎస్‌యు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :




పదవ తరగతి పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనను ఖండిస్తూ, లీకేజీకి కారకులైన వారిపై చట్టపరంగా వెంటనే చర్యలు తీసుకోవాలని, దీనిపై విద్యాశాఖ మంత్రి తక్షణమే స్పందించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడపాలే నవీన్ అన్నారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని వసతిగృహంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటన మరువకముందే నిన్న వికారాబాద్ జిల్లా తాండూర్‌లోని ఓ పరీక్ష కేంద్రంలో పదవతరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన, మళ్లీ మంగళవారం వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో హిందీ పేపర్ లీకేజీ అవడం చాలా విడ్డూరంగా ఉందని ఎద్దేవచేశారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమా, లేక ప్రశ్నపత్రాల లీకేజీల ప్రభుత్వమా అని విమర్శించారు. పదవతరగతి పరీక్ష పత్రాల లీకేజీ అవడం అంటే విద్యార్థులపై రాష్ట్ర విద్యాశాఖ, జిల్లాల విద్యాశాఖ అధికారుల చిత్తశుద్ధి ఎంత ఉందో అర్థమవుతుందని అన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నైతిక బాధ్యత వహించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పిడిఎస్‌యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు పవన్, నాయకులు అరుణ్, శ్రావణ్, ఉదయ్, కృష్ణ, రాజారాం పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



ప్రజలెవరూ కంటి సమస్యలతో బాధపడొద్దన్న ఉద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి అన్నారు. నిర్మల్ రూరల్ తాంశ గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కంటి చూపు సమస్యలతో బాధపడేవారు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు అడెల్లి పోచమ్మ ఆలయంలో ఓడిబియ్యం వేలంపాట

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి శ్రీ మహాపోచమ్మ ఆలయంలో భక్తులు అమ్మవారికి సమర్పించిన ఓడిబియ్యం పోగు చేసుకునేందుకు బుధవారం రోజు బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ రంగు రవికిషన్ తెలిపారు. ఈ వేలంపాట ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ వేళానికి గంట ముందు వ్యాపారులు దరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## కొండగట్టుకు అంజన్న స్వాముల పాదయాత్ర

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి(బి) గ్రామానికి చెందిన అంజన్న మాలధారణ స్వాములు మంగళవారం రోజు కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. పలు ఆలయాల్లో అంజన్న మాలధారణ స్వాములు ఇరుముడిని తలపై పెట్టుకుని పాదయాత్రగా బయలుదేరారు. జై హనుమాన్ జైజై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ కొండగట్టుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి సాగర్, రాజన్, రాజేందర్, జగదీష్, గంగాధర్, తదితరులు స్వాముల వెంట ఉన్నారు.

## లోకేశ్వరంలో దివ్యాంగులకు బస్‌పాసులు

లోకేశ్వరం, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద దివ్యాంగులకు బస్‌పాస్‌లు 50 శాతంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు బస్‌పాస్‌లను పంపిణీ చేస్తుందని జిల్లా అధ్యక్షులు నర్సింహా స్వామి ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆర్టీసీ అధికారి హన్మాండ్లు వికలాంగులకు బస్సు పాస్‌లను ఇవ్వడం జరిగింది. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రమేష్, పంచాయతీ సెక్రటరీ వినయ్, వికలాంగులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**-ఈ నెల 8న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**-ఏఐసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త



రాష్ట్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఏఐసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు దీమా వ్యక్తం చేశారు. సోమవారం నస్పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ నెల 8న నస్పూర్ పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగసభను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రజలు పార్టీలకు అతీతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసకురావడమే లక్ష్యంగా సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర గత నెల 16న బోథ్ నియోజకవర్గంలో ప్రారంభమైందని ఈ నెల 8న సాయంత్రం 4గం॥లకు శ్రీరాంపూర్ గ్రతి మైదానం నుండి మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులతో పాదయాత్ర ప్రారంభమై నస్పూర్‌లోని సభ ప్రాంగణానికి చేరుకుంటుందని తెలిపారు. ఈ బహిరంగసభకు రాస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, ఏఐసిసి నాయకులు కే.సి వేణుగోపాల్, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రులు జయరాం రమేష్, సల్మాన్ ఖుర్షిద్ తదితర కాంగ్రెస్ అగ్రనాయకులు హాజరవుతారని తెలిపారు. 9సంవత్సరాలుగా దేశంలో, రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తుందని అన్నారు. నీళ్లు, నిధుల, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసిఆర్ కాళేశ్వరం పేరుతో నీళ్ల మెదక్ జిల్లాకు తీసుకువెళ్లి మంచిర్యాలను ముంపుకు గురిచేశారని అన్నారు. సింగరేణి నిధులు ఇక్కడ ప్రాంతాలకు తరలిస్తున్నారని అన్నారు. ఇటీవల నిర్వహించిన టిఎస్‌పిసి పరీక్ష పత్రాల లీకేజితో యువతకు భారీ నష్టం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాడే ప్రజప్రభుత్వంతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అసెంబ్లి ఎన్నికల్లో తనను మంచిర్యాల ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురిమిల్ల వేణు, కౌన్సిర్లు సంధ్యారాణి, సుమతి, నాయకులు బండారి సుధాకర్, భూపతి శ్రీను, సంపత్ రెడ్డి, కురిమిల్ల మహేష్, దేవేందర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా భూసేకరణ జరపాలి

**-ఎన్‌హెచ్ 63 బాధితులు**

హాజీపూర్, ప్రభాతవార్త



రోడ్డుకు ఇరువైపులా భూసేకరణ జరపాలని జాతీయ రహదారి 63 బాధితులు అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు విస్తరణలో భూములు, ఇండ్లు కోల్పోతున్న హాజీపూర్ మండలం గుడిపేట్ గ్రామ బాధితులు సోమవారం జిల్లా కలెక్టరేట్, ఎన్‌హెచ్ఏఐ కార్యాలయంలో వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ జిల్లాలోని దండేపల్లి మండలంలోని గూడెం నుండి క్యాతనపల్లి వరకు 36 కిలోమీటర్ల మేర నిర్మించనున్న నాలుగు వరసల రహదారితో రోడ్డు వైపు వున్న విలువైన భూములు, ఇండ్లు కోల్పోవల్సి వస్తుందన్నారు. గతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం ఇండ్లు కోల్పోయామని, అప్పుడు గుడిపేట్ జాతీయ రహదారి పక్కన భూములు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకుంటే ఇప్పుడు ఈ ఇండ్లు కూడా రోడ్డు వెడల్పులో పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుకుఉ ఒకేవైపు ఎక్కువ ఫీట్లలో రోడ్డు విస్తరణ చేయడంతో కొందరు ఇండ్లు మొత్తం కోల్పోవాల్సి వస్తుందన్నారు. రోడ్డుకు ఇరువైపులా సమానంగా భూసేకరణ జరపాలని కోరారు. న్యాయం కోసం పోరాటానికి ఎన్‌హెచ్ 63 బాధితుల సంఘం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల రమేష్, బయ్యా సంతోష్, బొడ్డు మల్లేష్, సురేష్, డా. రాజు, మల్లేష్, బాపులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి నియోజకవర్గం సిపిఐ కార్యకర్తల సమావేశం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి నియోజకవర్గ కౌన్సిల్, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం మంగళవారం రోజున జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ పాల్గొని పార్టీ ప్రజాసంఘాల శ్రేణులను ఉద్దేశించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నటువంటి విధానాలపై పూర్తిగా వివరించారు. ఈ నెల 9వ తేదీన హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరుగు ఉభయ కమ్యూనిస్టులు సిపిఐ సిపిఎం ఆధ్వరనయంలో జరుగు బహిరంగ సభ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ జిల్లాలో ఉన్నటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని పార్టీ ప్రజాసంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదేవిధంగా ఈ నెల 14 నుండి వచ్చే నెల 15 వరకు జరుగు సిపిఐ ఇంటింటికి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజవర్గంలో ఉన్న సమస్యలపై పార్టీ శ్రేణులు గుర్తించి ప్రజా పోరాటాలు చేయాలని పార్టీ తీసుకున్న సిపిఐ ఇంటింటికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలుపై ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఐ ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, దాగం మల్లేష్, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి డిఆర్ శ్రీధర్ వివిధ మండలాల కార్యదర్శులు పార్టీ ప్రజాసంఘాల నాయకులు జిల్లా సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది.

# సీఎం రిలీఫ్ చెక్కు పంపిణీ కార్యక్రమం

లక్షెట్టిపేట రూరల్, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మండల కొమ్ము గూడెం గ్రామానికి చెందిన కారుకూరి కమలాకర్ మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మాజీ జెడ్పిటిసి పార్టీ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ కమలాకర్‌కు గత కొన్ని రోజుల నుండి ఆరోగ్యం సహకరించకపోవంతో ఆసుపత్రిల్లో చూపించుకుని వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధికి అర్జీ పెట్టుకోగా మంజూరు అయిన 42వేల రూపాయాల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మోదెల మాజీ సర్పంచ్ బాకం లచ్చన్న, బిఆర్ఎస్ నాయకుడు కారుకూరి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గుండె వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

దండేపల్లి, ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయం దండేపల్లినందు దండేపల్లి ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సతీష్ మంగళవారం సిపిఆర్‌పైన అవగాహన కల్పించారు., సిబ్బందితో ప్రాక్టికల్‌గా చేయించారు. ఈ మధ్యకాలంలో హార్ట్ ఎటాక్‌తో చాలామంది మరణిస్తున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మల్లేష్, ఎంపిఓ వి.సత్యనారాయణ, ఏపీఎం బ్రహ్మయ్య, ఐకెపి సిసిలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్ఏలు, రేషన్ డీలర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఈజీఎస్, ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవతరగతి తెలుగు పరీక్ష

జన్నారం, ప్రభాతవార్త

తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పదవతరగతి చివరి పరీక్షలలో భాగంగా జన్నారం మండల కేంద్రంలో ఏర్పటు చేసిన పరీక్ష కేంద్రాల్లో సోమవారం రోజున విద్యార్థులకు జరిగిన పదవతరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మండలంలో పదవతరగతి చదువుతున్న మొత్తం విద్యార్ధిని విద్యార్థుల సంఖ్య 647 ఉండగా ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరుకాలేదని ఎంఈవో విజయన కుమార్ తెలిపారు. అదే విధంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బి.తిరుపతి రెడ్డి పరీక్ష కేంద్రాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహానికి వినతి పత్రం

జన్నారం, ప్రభాతవార్త



బీసీ సంఘాల ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున ఢిల్లీలో పార్లమెంటు ముందర బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని జన్నారం మండలంలోని బీసీ సంఘాల నాయకులు మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు లేక రాజకీయ పరంగా అన్ని విధాలుగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే.ఏ నర్సింహులు, ఆడేపు లక్ష్మీనారాయణ, కడర్ల నర్సయ్య, కోడూరి చంద్రయ్య, బాలసాని శ్రీనివాస్ గౌడ్, కసేట్టి లక్ష్మణ్, శ్రీపాద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బలగం సినిమా ప్రదర్శన

హాజీపూర్, ప్రభాతవార్త



హాజీపూర్ మండలంలోని పడ్తన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ గొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి బలగం సినిమాను ఉచితంగా ప్రదర్శించారు. గ్రామ ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి సినిమాను తిలకించారు. పాతకాలంలో విధుల్లో సినిమాల ప్రదర్శన జరిగేవని, చాలా రోజుల తర్వాత బలగం సినిమాతో మళ్లీ సంప్రదాయం మొదలైందని, పల్లె ప్రజలు ముచ్చటిస్తున్నారు. కుటుంబ సభ్యుల మధ్య విలువలు, బంధాలు విలువలు, బంధాలు తదితర వాటిపై హత్తుకునేలా సినిమాలో చూపారని గ్రామస్థులు తెలిపారు.

## రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులలో పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించడానికి కళాశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న జిజ్ఞాస విద్యార్థి ప్రాజెక్టు పోటీలలో కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రూపొందించిన బోటని, రసాయన శాస్త్రం, ఇంగ్లీషు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం తెలిపారు. కాగజ్‌నగర్ పరిసర ప్రాంత అడవులలో లభించే గిరిజనులు ఉపయోగించే ఔషధ మొక్కలపై వృక్షశాస్త్ర అధ్యాపకుడు వి.దేవేందర్ పర్యవేక్షణలో, సిల్వర్ నానో పార్టికిల్స్ సంశ్లేషణపై రసాయన శాస్త్ర అధ్యాపకురాలు ఇ. శారద పర్యవేక్షణలో,నిత్య జీవితంలో ఆంగ్లం ఆవశ్యకతపై జె. ప్రేమ్‌కుమార్ నేతృత్వంలో విద్యార్థులు రూపొందించిన పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. వీరు త్వరలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారు. ఇందులో ఎంపికైన వారికి 25000 నగదు పారితోషికం అందనుంది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను వారికి మార్గదర్శకత్వం వహించిన అధ్యాపకులను ప్రిన్సిపల్, ఇతర అధ్యాపకులు అభినందించడం జరిగింది.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

జైనూర్,ప్రభాతవార్త:



స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని ఐకేపి కార్యాలయంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో 26 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన వ్యవసాయ పనిముట్లు అద్దెపై ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జైనూర్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో 26 లక్షల నిధులతో ట్రాక్టర్ కల్టివేటర్,నాగలి,సోయింగ్ పరికరాలతో పాటు ఆయా వ్యవసాయ పనిముట్లు అందుబాటులోకి తీసుకొని రావడం అభినందనీయమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు ఈ పనిముట్లు ఎంతో ఉపయోగపడుతుందని మరోవైపు ఈ పనిముట్లు రైతులకు అద్దెపై ఇవ్వడంతో మండల సమాఖ్యకు మంచి ఆదాయం వస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రభుత్వం ద్వారా రుణాలు పొందుతున్న స్వయం సహాయ సంఘాల మహిళలు సకాలంలో బ్యాంకుకు బాకీ చెల్లిస్తే తిరిగి ఎక్కువ మోతాదులో రుణం పొందవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేందర్, ఎంపీపీ కుమ్రం తిరుమల, వైస్,ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, మండల వ్యవసాయ శాఖ అధికారి పవన్‌కుమార్, ఏపీఎం సుజాత, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, గెడెం, లక్ష్మణ్, నాయకులు జాడి రవీందర్, సతీష్, సమాధాన్, గణేష్, మండల సమైఖ్య సభ్యులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులకు బైజుస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి లాప్‌టాప్, అంబ్రాయిడ్ మొబైల్ గతంలోనే అందించడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసించాలని తెలిపారు. పోటీ పరీక్షలు ఎంసెట్,జేఈఈ,మేయిన్స్, అడ్వాన్సుడ్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి ఐఐటి,ఎన్ఐటీలలో సీఉట్ల సాధించే విధంగా విద్యార్థులు నైపుణ్యత సాధించాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో బైజుస్ సంస్థ ప్రతినిధి పి.అభిలాష్, విద్యార్థిని విద్యార్థులు, తల్లి దండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి

కౌటాల ,ప్రభాతవార్త :



మండలంలోఇన జనగాం గ్రామ మూలమలుపు వద్ద మోటర్ సైకిల్ అదుపుతప్పి ఒకరు మృతిచెందినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్ (టి) గ్రామానికి చెందిన ధనుర్కర్ యోగేశ్వర్ (31) మోటర్‌సైకిల్‌తో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడి మృతిచెందినట్లు ఆయన తెలిపారు. యోగేశ్వర్ సోమవారం తుమ్మిడిహెట్టి గ్రామంలో నివాసం ఉండే తన తల్లి, సోదరుడితో కలిసి భూమి పని మీద మండల రెవెన్యూ కార్యాలయంకు వెళ్లాడు. భూమికి సంబంధించిన పనులు ముగించుకొని అనంతరం తల్లి సోదరుడు సొంత ఊరికి వెళ్లారు. తుమ్మిడహెట్టి గ్రామ శివారులోని తన భూమిని యోగేశ్వర్ చేసేందుకు వెళ్లి అక్కడే తనకు తెలిపిన వారితో మాట్లాడి రాత్రి 10 గంటల సమయంలో సిర్పూర్ వెళ్లేందుకు బయల్దేరినట్లు, తుమ్మిడిహేటి నుండి గుడ్లబోరి వెళ్లే దారిలో జనగాం మూలమలుపు వద్ద అదుపుతప్పి గుంతలోపడ్డాడు. ఉదయం ఆటుగా వెళ్లిన స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించినట్లు మృతుడి భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. మృతుడికి ఒక ఏడాది వయసు గల కుమారుడు ఉన్నాడు.

## మన ఊరు మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలి

సిర్పూర్ (టి),ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ సిర్పూర్ (టి) మండలంలోని స్తానిక రైతు వేదికలో మంగళవారం రోజున 18 పాఠశాలల మన ఊరు మనబడి పనుల నిమిత్తం ప్రదానోపాధ్యాయులు, కాంట్రాక్టర్లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎందుకు ఆలస్యం అవుతుందో సమస్యలు ఉంటే తెలుసుకొని సమస్యలు పరిష్కారానికి కృషిచేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వివరణ ఇచ్చారు. అతి త్వరలో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ మేరకు ఈ సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతీ ఒక్కరు గుర్తించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శరత్‌కుమార్, కోఆర్డినేటర్ భరత్, ఎంఈఓ సోమయ్య, ఏపీవో, రామ్మోహ న్‌రావు, ఎంపిటిసి, సోయల్, తుకారాం, 18 పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## సమస్యలు పరిష్కరించాలంటూ విధుల బహిష్కరణ

జైనూర్ ,ప్రభాతవార్త:



ఐకేపిలో పనిచేస్తున్న పనిచేస్తున్న వీఓఏల డిమాండ్ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3 నుండి విధులను బహిష్కరిస్తున్నామని వీఓఏలు విపతిపత్రాన్ని సోమవారం మండల సమైక్య అధ్యక్షురాలు మోతుబాయి, ఏపీఎం సుజాతలు అందజేశారు. విఓఏల డిమాండ్లను పరిష్కరించాలని కనీస వేతనం 26 వేలు , ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. సమస్యలు పరిష్కరించే వరకు విధులను బహిష్కరిస్తామని వారు పేర్కొన్నారు. ఐకేపిలో ఏళ్ల తరబడి పనిచేస్తూ సంఘాల బలోపేతానికి చేసిన వేతనాలు పెంచడం లేదని ఐకేపి పనిచేస్తున్న సీసీ మాదిరిగా తమకు కూడా వేతనాలు పెంచాలని వారు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘ నాయకులు యశ్వంత్ రావు, సురేష్, చంద్రకాంత్, వీఓఏలు పాల్గొన్నారు .

## జాబ్ మేళాకు స్పందన

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:




ట్రైమ్స్ ప్రో వారి సహకారంతో ఐసీఐసీఐ బ్యాంకులలో రిలేషన్ షిప్ మేనేజర్ ఉద్యోగాల భర్తీ నిమిత్తం మంగళవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ త్వరలో మరి కొన్ని కంపెనీల సహాయంతో జాబ్‌మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ట్రైమ్స్ ప్రో ప్రతినిధి కుమార్ మాట్లాడుతూ ట్రైమ్స్ ప్రో సంస్థ ద్వారా ప్రతిభా వంతులైన అభ్యర్థులను ఎంపిక చేసి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళాకు 40 మంది హాజరు కాగా వీరిలో తొలి దశ పరీక్ష నిర్వహించండం జరిగింది. తదుపరి దశను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించి ఎంపికైన వారికి నియామక పత్రాలను ఇవ్వనున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైమ్స్ ప్రో ప్రతినిధి ప్రణయ్, అధ్యాపకులు ఎం.రాజేశ్వర్, వి.దేవేందర్, ఇ.శారద పాల్గొన్నారు.

## ప్రజలకు మీసేవా సర్వీసులపై అవగాహన

చింతలమానేపల్లి ,ప్రభాతవార్త:



చింతలమానేపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మీసేవా కేంద్రాల నిర్వాహకులతో స్థానిక తహసీల్దార్ మస్కుల్ అలీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా ్లడుతూ ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన జీవో నెం.58, 59లపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మీసేవా కేంద్రంలో చేసే దరఖాస్తులతో పాటు కావల్సిన ధృవపత్రాలు నకలు పత్రాలను తప్పనిసరిగా జతపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీసేవా నిర్వాహకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**- బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



విద్యార్థుల జీవితంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుకుంటుందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒక వైపు టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాలు లీకేజీ ఘటన మరువక ముందే ఇప్పుడు పదో తరగతి ప్రశ్నా పత్రాలు సోషల్ మీడియాలో రావడం, అలాగే సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలో పదో తరగతి జవాబు పత్రాలు మాయకావడం పూర్తిగా విద్యాశాఖ నిర్లక్ష్యమని ఆరోపించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు తొలి మెట్టైన పదో తరగతి పరీక్ష జవాబు పత్రాలు మిస్సయిన ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే దీనికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు గటిక క్రాంతికుమార్, వెంకట్‌రెడ్డి, కాంతారావు, లీలావతి, అనసూయ, రాము, ప్రశాంత్, ముఖీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో చాలగటం ఆడుతుందని వెంటనే రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని ఆదివాసీ మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూర్ పుష్పరాణి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పుష్పరాణి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో తెలుగు, హిందీ పేపర్ లీక్ కావడంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఎంతో మంది విద్యార్థులు రాత్రి పగలు కష్టపడి పరీక్షల కోసం సన్నద్ధమైతే ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వాళ్ల పేపర్ లీక్ అవడంతో విద్యార్థులు చాలా భయాందోళనకు గురవుతున్నారన్నారు. పరీక్షలు కూడా సరిగ్గా రాయలేకపోతున్నారని, ఇదిలా ఉండగా ఉట్నూర్ 10 తరగతి పరీక్ష జవాబు పత్రాలు మిస్ అయ్యాయి, జవాబు పత్రాలు మిస్ అయినా విద్యార్థుల పరిస్థితి ఎం కావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులతో పాటు విద్యార్థుల జీవితాలతో చలగాటలు ఆడుకుంటున్నాయని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆదివాసీ సంఘాల తరపున, విద్యార్థి సంఘాల ద్వారా ఉద్యమాలు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈసమావేశంలో



తుడుందెబ్బ ఇంద్రవెల్లి మండల అధ్యక్షులు జుగ్నక్ భరత్, ఆదివాసీ విద్యార్థి సంఘం ఇంద్రవెల్లి మండల అధ్యక్షులు పుర్క చిత్రు, ఇంద్రాదేవి ఆలయ కమిటీ చైర్మన్ చాహకటి నాగోరావ్, తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షులు గెడం భరత్, ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రచార కార్యదర్శి కత్లే పృధ్వీ రాజ్ పాల్గొన్నారు.

# చేతి పంపుకు మరమ్మతులు చేపట్టండి

**ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు**

నేరడిగొండ,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నీళ్ల గోస మొదలైంది. నీళ్ల కోసం బిందెలు పట్టుకొని తిరగాల్సిన పరిస్థితి దాపురించింది. ఎస్సీ కాలనీలో రెండు బోరు మోటార్లు ఉన్నాయి. అందులో ఒకటి మాత్రమే పని చేస్తుంది. మరొకటి పాడైపోయి గత నాలుగు నెలలు అయింది.అయినా వాటిని పట్టించుకునే వారు లేరు. ఇప్పుడు ఎండాకాలం ఇప్పుడు మా పరిస్థితి ఏంటి అని ప్రజలు వాపోతున్నారు. ఆ ఉన్న ఒక్క బోరు కూడా పాడైపోతే మేము ఎక్కడికి వెళ్లి తెచ్చుకోవాలి నీళ్లు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరి నాలుగు నెలలుగా పాడైపోయిన బోరును ఇంత వరకు ఎందుకు బాగు చేయించడం లేదు. మరి ఈ ఉన్న ఒక్క బోరు మోటార్ పాడైపోతే మాకు తాగడానికి నీళ్లు కూడా కరువైపోయే పరిస్థితి వచ్చింది. మరి గ్రామ సర్పంచ్ పట్టించుకోవడం లేదు. మరి ఈ సమస్య అధికారుల దృష్టికి వెళ్ల లేదా అని కాలనీవాసులు వాపోతున్నారు. కనీసం ఇప్పుడైనా పట్టించుకుంటారేమో అని కాలనీవాసులు వేచి చూస్తున్నార. ఇకనైనా ఈ బోరు మోటార్‌కు మరమ్మతులు చేయించి ఆదుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



# మంచిర్యాలలో లక్ష మందితో భారీ బహిరంగ సభ

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెందూర్ ప్రభాకర్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

ఈనెల 8న మంచిర్యాల నిర్వహించే కాంగ్రెస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఖానాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెందూర్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 8న మంచిర్యాల జిల్లాలో హతేసే హత్ జోడో బట్టి విక్రమారన్క పాదయాత్ర చేరుకుంటుందని జిల్లా కేంద్రంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ



ఉంటుందన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 8ఏండ్ల పాలనలో చేసిందేమి లేదన్నారు. కుటుంబ పాలనకు అంతం చేయడానికి ప్రజలు కంకణ బద్దులై తగిన గుణపాఠం చెప్పాలన్నారు. లక్ష మందితో నిర్వహించే భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాజస్థాన్ సీఎం అశోక్ గేహలట్ జైరాం రమేశ్ రానున్నట్లు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమేర్ నాగోరావు, నాగపూర్ సర్పంచ్ సునీల్, ఉట్నూర్ గంగాపూర్, ఎంపీటీసీ సీతారాం, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం, ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు పుర్క బాపురావు, నాయకులు దిలీప్, పూసం ఆనంద్, మధుకర్, ఎండి సిరోజోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండింగ్ చలాన్లను వెంటనే కట్టాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

వాహనాల పెండింగ్ చలాన్లను వెంటనే కట్టాలని ఏఎంవీఐ రామారావు అన్నారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో మంగళవారం ఏఎంవీఐ రామారావు ట్రాక్టర్, ట్రాలీలకు, గూడ్స్ వెహికల్, లారీలకు సంబంధించినటువంటి పెండింగ్ రోడ్ టాక్స్ నోటీసులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైదే సంవత్సరపు పెండింగ్ చలాన్లు త్వరగా కట్టాలన్నారు. కార్యక్రమంలో దేవిదాపూర్ సర్పంచ్ పాతిమా అబ్దుల్లా, నయిమ్, సంతోష్, శ్రీనివాస్, సల్మాన్, రోడ్డు రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ వార్త**

**మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్**

# అంబేద్కర్ జయంతికి 51వేలు విరాళం అందజేత

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఈనెల 14న భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఇంద్రవెల్లి కేంద్రంలో నిర్వహించే వేడుకలకు ఎమ్మెల్యే రేఖానాయక్ రూ.51వేల రూపాయల విరాళాన్ని మంగళవారం ఖానాపూర్‌లో తన క్యాంపు కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ డోంగ్రే మారుతి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అంజద్, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు సర్కాలే శివాజీలకు అందజేశారు. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే రేఖానాయక్ పేర్కొన్నారు. యావత్ భారతదేశం అంబేద్కర్‌కు రుణపడి ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడిన మహనీయుడిన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవుపూజే మారుతి, కాలే శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నేరడిగొండ, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని కుప్టి జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..నేరడిగొండ గ్రామానికి చెందిన రాథోడ్ లచ్చిరాం నాయక్ (58), మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఇచ్చోడ నుంచి వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది.దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న రాథోడ్ లచ్చిరాం నాయక్ అక్కడిక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఈవిషయం తెలుసుకున్న నేరడిగొండ ఏఎస్సై మారుతి సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాన్ని వీలైనంత తొందరగానే పట్టుకుంటామని తెలిపారు.

# బహుమతులు ప్రదానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో జై బీమ్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో క్రీ.శే చింతలపల్లి రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం జరిగిన క్రికెట్ పోటీ ముగింపు కార్యక్రమానికి జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మొదటి బహుమతి రూ. 30వేలు గుడిహత్నూర్ జట్టుకు గోక గణేష్‌రెడ్డి అంద జేశారు. రెండో బహుమతి రూ.15వేలు రామాయి జట్టుకు చింతల పెళ్లి దేవారెడ్డి అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, మెట్టకిరణ్, ఎంపీటీసీలు ఉడుగు కమలాకర్ వెంకన్న యాదవ్,సి రమేశ్‌రెడ్డి, గణేష్ మహరాజ్, గంగన్న, పోశెట్టి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికి, పొలానికి నీరు అందేలా చూస్తా

## -ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కౌటాల ,ప్రభాతవార్త :



మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి తాగునీరు, పంట పొలాలకు సాగు నీరు అందేలా చూస్తానని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మంగళవారం మండలంలోని సాండ్గాం గ్రామంలో గ్రామస్థులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి సురక్షిత మంచినీరు అందేలా చూడాలని సంబంధిత ఏఈలను ఆదేశించారు. చాలుగా ఎత్తిపోతల పథకం అమలుపై రైతులతో చర్చించారు. ఎత్తిపోతల పథకాన్ని పునర్ ప్రారంబించి ప్రతి పొలానికి సాగునీరు అందేలా చూస్తానని ఆయన తెలిపారు. రైతులు రెండు లేదా మూడు పంటలు సాగుచేసుకునే విధంగా ఎత్తిపోతల పథకం ఉపయోగానికి తెస్తానని ఆయన హామీ ఇచ్చారు. రైతులు పంట పొలాలలో పంటలు పండిస్తూ ఆనందంగా ఉండాలని వ్యవసాయానికి తెలంగాణ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంటును ఇస్తుందని ఆయన తెలిపారు. రంగంలో రైతులను ముందుకు తీసుకెళ్లేందుకు పంట పెట్టుబడి సాయం చేసి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ అన్నారు. అదే విధంగా పారిడి గ్రామంలో గల హనుమాన్ ఆలయం, మాతాజీ ఆలయాల అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల చొప్పున అందించనున్నట్లు గ్రామస్థులకు తెలిపారు. అదే విధంగా పారిడి రోడ్డ నిర్మాణానికి రూ. 15 లక్షలు మంజూరు చేస్తానని ఇదివరకే పాడిరి, సాండ్గాం గ్రామల మధ్య గల వాగుపై వంతెన నిర్మాణం చేసినట్లు రోడ్డు పనులు కూడా త్వరలోనే పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.ప్రజలందరికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుందని అన్నారు. ఆయన వెంట ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్, సిర్పూర్ వైస్ ఎంపీపీ సత్తన్న, సర్పంచ్ దామోదర్, నాయకులు మధూకర్, వెంకటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో అభిషేక పూజలు

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో సిర్పూర్ నియోజకవర్గ బిజేపి నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అభిషేక పూజలు నిర్వహించారు. ఇటీవల హనుమాన్ దీక్షను స్వీకరించిన ఆయన సోమవాంం శివమల్లన్న స్వామి ఆలయంలో అభిషేక పూజలు నిర్వహించి సిర్పూర్ నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ అభిషేకం కార్యక్రమంలో లొనారే రవీందర్, జాడి దీపక్, బుర్రి సురేష్, సాద శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో సుందరాకాండ పారాయణం

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామంలోని హనుమాన్ మందిరంలో మంగళవారం కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన హనుమాన్ భక్తులు సుందరాకాండ పారాయణం కార్యక్రమాన్ని నిర్వహించారు.. ప్రతీ మంగళవారం ఒక్కో హనుమాన్ దేవాలయంలో సాయంత్రం 6.30 గంటల నుండి సుందరాకాండ పారాయణం చేస్తున్నట్లు హనుమాన్ భక్తులు తెలిపారు. ఇందులో భాగంగా ఈ మంగళవారం చింతగూడ కోయవాగు హనుమాన్ ఆలయంలో సుందరాకాండ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధరణ భక్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మహిళా రైతు ఉత్పత్తి దారుల సర్వసభ్య మహాసభ

దహెగాం,ప్రభాతవార్త :



దహెగాం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మహిళా రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ దహెగాం ప్రథమ వార్షిక సర్వసభ్య మహాసభ నిర్వహించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ శ్రీలత 2022-23 సంవత్సర నివేదిక సమర్పించి, రాబోయే సంవత్సర వార్షిక ప్రణాళిక సమర్పించి, ఆమోదం తెలిపారు. పాలకవర్గం పదవీ కాలం నిర్ణయించిన తర్వాత నూతన బోర్డు సభ్యుల ఎన్నిక చేశారు. నూతనంగా పిల్లల ప్రపూర్ణని మెజారిటి పాలకవర్గ సభ్యులు కలిసి చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెంచికల్‌పేట్ డివిజన్ ఏడీఏ రాజుల నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ రాజుల నాయుడు మాట్లాడుతూ దహెగాం మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెని లిమిటెడ్ సభ్యులు నిరంతర ఆదాయ కార్యక్రమాలను ఏర్పడిచే విధంగా ప్రయత్నించారని తెలిపారు. అనేక కార్యక్రమాలు చేసి అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వంశీ కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి శోభన్, ప్రాజెక్టు అధికారి అనిల్, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, దహెగాం మహిళా రైతు ఉత్పత్తిదారుల వాటాదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం

కెరమెరి,ప్రభాతవార్త :



కెరమెరి మండల కేంద్రంలోని బస్‌స్టాండ్ ప్రాంతంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ వెంకటేష్, ఉప సర్పంచ్ రిజ్వాన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ఆయా ప్రాంతాల నుండి వచ్చే ప్రజల సౌకర్యార్థం పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి ప్రజలు సద్వినియోగం చేసువాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నదీమ్, ఉత్తమన్ నాయక్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## హనుమద్ హోమంలో పాల్గొన్న పాల్వాయి హరీష్‌బాబు

కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ రాంమందిర్‌లో నిర్వహించిన హను మద్ హోమం, స్వాముల భిక్షలో సిర్పూర్ నియోజకవర్గ నియోజ కవర్గ బీజేపి నాయకుడు డాక్టర్ హరీష్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల హనుమాన్ దీక్షను స్వీకరించిన పాల్వాయి హరీష్‌బాబు మధ్యాహ్నం ఏర్పాటు చేసిన హనుమద్ హోమం, అంజన్న స్వాములకు ఏర్పాటు చేసిన భిక్షలో వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శ్రీనివాస్, జాడి దీపక్, తాండ్ర నవీన్, బాపురావు, తదితరులు పాల్గొన్నారు.

## వీఓఏల నిరవధిక సమ్మె నోటీసు

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలో పనిచేస్తున్న ఐకేపి వీఓఏలు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఏపీఎం భద్రయ్యకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఐకేపి వీఓఏల (సీఐటియూ) సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈనెల 3వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఆన్‌లైన్ పనులను నిలిపివేస్తామని ఈనెల 17వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు గోరంట్ల విజయ్‌కుమార్, వీఓఏలు ముంజం కేశవ్, పొట్టే విలాస్, శ్యాంసుందర్, సంతోష్, సుజాత ఉన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమం

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని పిప్పర్‌వాడ గ్రామంలో 1,2 అంగన్‌వాడీ సెంటర్లలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా విద్యార్థు లతో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మంచి వ్యాసం రాసిన విద్యార్థిని విద్యార్థులకు సర్పంచ్ నోముల సంతోష్‌రెడ్డి, ఎంపీటీసీ ముడుపు విమల పోతారెడ్డి, డీఎస్ఓ రఘురమన బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ వీరేందర్, గ్రామ కార్యదర్శి దేవిదాస్. అంగన్‌వాడీ టీచర్లు బి. వసంత, ఏ లక్ష్మి తదతర పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జైనూర్‌లో టెన్త్ ఆన్సర్ షిట్స్ మిస్సింగ్

మొదటి పేజీ తరువాయి...

వివరాల్లోకి వెళితె మంగళవారం పదవతరగతి మొదటి తెలుగు పరీక్షా జరుగగా ఉట్నూర్‌లో తెలుగు పేపర్ సమాధాన పత్రాల బెండిల్ మిస్ మిస్సింగ్ అయినట్లు అధికారులు గుర్తించారు. జైనూర్‌లో పదవతరగతి పరీక్షల కేంద్రంలో నుండి 3 జవాబు పత్రాలు కలిగిన బ్యాగులతో పాటు ఒక(ఎంబి) మెయిన్ బ్యాగ్, ఉట్నూర్‌లోని సెంటర్స్ నుండి 6 ఆన్సర్స్ షీట్స్ కలిగిన బ్యాగులను ఒక ఏం బి బ్యాగును రిసివ్ చేసుకున్నట్లు మల్టీ టాస్క్ ఆఫీసర్ రజిత పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న 11బ్యాగులను లెక్కించి 11బ్యాగులను వారికి అప్పజెప్పడం జరిగిందని వీటిని తీసుకు వెళ్ళాడని వచ్చిన పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్ 11 బ్యాగులను ఆటోలో వేసుకుని ఉట్నూర్ బస్‌స్టాండ్‌కి వెళ్లి బస్ మంచిర్యాల, ఆదిలాబాద్, మూల్యాంకన కేంద్రాలకు పంపించాడానికి బస్‌లో వేసే ముందు లెక్కించదగ్గ ఓ 3 వందల గ్రాముల బెండిల్ మిస్ అయినట్లుగా గుర్తించారు. అయితే మిస్ అయిన దాంట్లో ఆన్సర్ షిట్స్ ఉన్నాయా.. లేకా మరే ఇతర సామాగ్రి ఉందా అనేది తెలియాల్సి ఉందని రజిత పేర్కొన్నారు. అయితే ఈ విషయం పై గందర గోళం నెలకొనడం పోలీస్‌లకు అధికారులకు సమాచారం అందడంతో ఒక వైపు పోలీసులు మరోవైపు ఆదిలాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ బాషా, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, ఉట్నూర్‌లోని పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని పోస్టల్ సిబ్బందితో మాట్లాడి విచారణ చేస్తున్నారు. రజిత, పోస్టల్ అధికారిని, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్‌కు చెందిన 1063 సెంటర్ కోడ్ నంబర్ ఆన్సర్ షిట్స్‌గా గుర్తించినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ సెంటర్‌లో 11 మంది సప్లిమెంటరీ విద్యార్థులకుగాను 9 మంది పరీక్షలు రాశారని ఆ 9 మందికి చెందిన ఆన్సర్ షిట్స్ బ్యాగ్ మిస్ అయ్యిందని వెల్లడించారు. ఈ ఆన్సర్ షిట్స్ ఎక్కడ పోయాయని దానికి కారకులు ఎవరు అనేది విచారణ చేపట్టారు. ఈ విషయంలో నిర్లక్ష్యంపై జిల్లా విద్యాశాఖ అధికారిని ప్రణీత ఎంపిడిఓ కార్యాలయంలో పరీక్షల నిర్వాహకుల అధికారులతో పోస్టల్ డిపార్ట్మెంట్ వాళ్లతో సమావేశం నిర్వహించారు. అయితే ఒక వైపు పేపర్స్ లీకేజీ మరోవైపు ఆన్సర్ షీట్స్ మాయంపై అయితే ఆందోళన నెలకొంది.

# బోథ్ మండలం అభివృద్ధిపై శ్రద్ధ ఏదీ..!

**-అగ్నిమాపక కేంద్రం వచ్చేదెప్పుడో..!**
**-మండలం నుంచి తరలిపోతున్న ప్రభుత్వ కార్యాలయాలు**
**- పట్టించుకోని ప్రజాప్రతినిధులు**
**-ఇబ్బందుల్లో మండల వాసులు**



బోథ్, ప్రభాతవార్త:

పేరుకు జిల్లాలో పెద్ద నియోజక వర్గం బోథ్. 67 గ్రామాలు ఉన్నాయి. ఇందులో 33 గ్రామ పంచాయతీలు ఉన్నా బోథ్ మండలం. పూర్వం ఉండే పేరు ప్రఖ్యాతలు కలిగిన మండలంగా ఉండేది. ఒకప్పుడు జిల్లా స్థాయిలో ఉండే కార్యాలయాలు బోథ్ మండలంలోనే ఉండేవి. ఎలాంటి కార్యకలాపాలు జరగాలన్న మండలానికి రావాల్సిందే. అలాంటిది ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వ కార్యాలయాలు తరలిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ కొత్త కార్యాలయాలు రావాల్సిందే పోయి ఉన్న కార్యాలయాలు కోల్పోతున్నా నాయకుల ఆలోచనలు మాత్రం మారలేదు. ఓట్ల కోసం ఇంటింటికీ తిరిగి ఓట్లు అడిగే నాయకులు గెలుపొందిన తర్వాత ఇచ్చిన హామీలు మాత్రం ఇవ్వడంలో విఫలమవు తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపి స్తున్నారు. జిల్లాలో నిధులు రాబట్టడంలో బోథ్ ముందు వరుసలో ఉన్నా నాయకులు ఒక్క ఫైర్ ఇంజన్ తీసుకురావడంలో వెనకబడి పోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎండాకాలం వచ్చిందంటే చాలు తరుచూ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటాయి. ప్రస్తుత వేసవికాలంలో సైతం మండలంలో ఎక్కడో ఓ చోట అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. దీంతో మండలానికి చెందిన రైతులు తీవ్రంగా నష్టపో తున్నారు. అగ్ని ప్రమాదాల నివారించడానికి అగ్ని మాపక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రజాప్రతినిధులు అంటున్నారు కానీ అమలు కావడం లేదు. ఇటీవలే 14వ వార్డులో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమై ఒక్క నిరుపేద కుటుంబం రోడ్డున పడ్డాది. ఇలా సంవత్సరానికి అటు పంట పొలాల్లో ఇటు నిరుపేదల బతుకులు రోడ్డున పడిపోతున్న ఒక్క ఫైర్ ఇంజన్ లేకపోయింది. పోయినా ప్రభుత్వ కార్యాలయాలు ఎలాగూ రావు కనీసం వేసవి కాలం ముగిసే వరకైన ఫైర్‌ఇంజన్‌ను అప్పుగా తీసుకురండి సార్లు అని ప్రజలు మొర పెట్టుకున్నారు. లేదంటే గ్రామస్తులే చందలు వేసుకొని ఫైర్ ఇంజన్ తెప్పిచ్చే ప్రయత్నంలో ఉన్నట్లు సమాచారం. ఇప్పుడు కూడా ఇదే మార్గంలో వెళ్లాల్సి వస్తుందేమోనని గ్రామస్తులు అంటున్నారు. యువకులు మా నాయకుడు అని చెప్పుకు తిరిగే లోకల్ నాయకులైన సొంత లాభం కోసం కాకుండా మన గ్రామానికి ఏమ్ చేస్తున్నామ్ ఏం తీసుకొస్తాం ప్రజల్లో మనస్థానం ఎంటి అని ప్రతి ఒక్క నాయకులు అనుకుంటే అన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో ముందుకు సాగుతాయని గ్రామస్తులు అంటున్నారు.

## ఎంపిడివో, వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని పరిశీలించిన మంత్రి

సారంగాపూర్, ప్రభాతవార్త :



ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులు సకాలంలో హాజరు కావాలని రాష్ట్ర న్యాయ, అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎంపిడివో కార్యాలయాన్ని, అధికారుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి ఎంపిడివో సరోజను విధులకు గైర్హాజరైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రతీరోజు విధులకు హాజరై ప్రజల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ యార్డులో ఉన్న మొక్కజొన్న ధాన్యంనఉ పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈయనవెంట రామ్‌కిషన్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ రాజ్ మహమ్మద్, నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ దేవి శంకర్, మండల రైతుబందు కోఆర్డినేటర్ మధుకర్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

## మహనీయుల ఆశయాలను స్మరించుకుందాం

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను నిర్వహించుకోవడం ద్వారా మహనీయుల ఆశయాలను స్మరించుకుందామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీ బుధవారం రోజున ఉదయం 10 గంటలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, ప్రజలు, తదితరులు ఉన్నారు.

## హనుమాన్ దీక్ష స్వాములకు అన్నదానం

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

భక్తి శ్రద్ధలతో హనుమాన్ దీక్షా తీసున్న స్వాములకు అన్నదానం నిర్వహించడం సంతృప్తి నిచ్చిందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. మంగళవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే జడ్పిటిసి సభ్యుడు అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో దీక్షా స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్వాములు, స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని బాగులవాడ, సోమవార్‌పేట్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీ తరగతి గదిని పరిశీలిస్తూ విద్యార్థుల హాజరు నమోదు, విద్యార్థులు రాస్తున్న పరీక్ష తీరును పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు, టాయిలెట్స్, తదితర సౌకర్యాలపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ సుభాష్ చందర్, తదితరులు ఉన్నారు.

## ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ ప్రాథమిక మహిళా ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతీ మంగళవారం రోజు మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక శిభిరం ఏర్పాటుచేయడం జరుగుతుందని, మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డీఆర్‌డివో ఆధ్వర్యంలో సెర్ప్ డిపిఎంఎస్, ఏపిఎంఎస్, సిసిఎస్, ఐసిడిఎస్ సిడిపివో, సూపర్‌వైజర్స్ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని, ప్రతీ వారం కనీసం వందమంది మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఇందులో 8 రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్స అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ధన్‌రాజ్, డిఆర్‌డివో విజయలక్ష్మి, శ్రీనివాస్, వైద్య సిబ్బంది, సెర్ప్ డిపిఎంఎస్, సిసిఎస్, ఐసిడిఎస్, సిడిపివో, సూపర్‌వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజీ తరువాయి :** ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మాట్లాడుతూ పదతరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని గత 2రోజులుగా జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజ్ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని, కలెక్టర్లు, పోలీస్ కమీషనర్, ఎస్.పి.లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పదవతరగతివార్షిక పరీక్షల నిర్వహణలో దాదాపు 57వేల మంది విధులు నిర్వహిస్తున్నారన ఒకరిద్దరు చేసిన తప్పిదానికి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురువుతున్నారని పరీక్ష కేంద్రాలు సమీప ప్రాంతాలలో 144 సెక్షన్ కఠినంగా అమలు చేయాలని ప్రతి పరీక్ష కేంద్రంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రలలోనికి ఎవరికి సెల్ఫోన్లను అనుమతించరాదని, జిల్లా కలెక్టర్లు,తహసిల్దార్లు సైతం సెల్ఫోన్ తీసుకువెళ్ల కూడదని తెలిపారు. పరీక్ష ముగిసిన అనంతరం జవాబు పత్రాల తరలింపు సమయంలో స్థానిక తపాలా అధికారులకు అవసరమైన సహకారం అందించాలని మిగిలిన 4 పరీక్షలు సజావుగా జరిగేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, పోలీసు ఆధ్వర్యంలో అదనపు పెట్రోలింగ్ చేయాలని, క్షేత్రస్థాయిలో అలసత్వం లేకుండా సమర్ధవంతంగా విధలు నిర్వర్తించాలని తెలిపారు. ప్రశ్నాపత్రాల లీకేజ్లకు పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యాశాఖ పరిధిలోని ఉద్యోగులను విధుల నుండి తొలగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో



గల కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, డిసిపి సుధీర్ రామ్‌నాథ్ కేకన్ కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న పదవతరగతి పరీక్షలకు 10వేల 125 మంది విద్యార్థులు హాజర వుతున్నందున పరీక్షల నిర్వహణ కొరకు 55 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు సజావుగా సాగేందుకు పోలీసు, రెవెన్యూ, తపాలా శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఖచ్చితంగా అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని, పరీక్ష కేంద్రాలలోని సెల్ఫోన్ అనుమతించకూడదని తెలిపారు. జవాబు పత్రాల తరలింపు కోసం తపాలా శాఖ అదికారులకు అవసరమైన సహకారం అందించాలని, పరీక్షల నిర్వహణ కొరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.